01ATP15FF_01ATP15FF.qxd 15-11-2022 PM 10:28 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 16 నవంబర్ 2022 పేజీలు : 04

చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఆలమూరు లే ఔట్‌కు వచ్చి చూడండి

- ఛాలెంజ్ చేస్తున్నాం.. నిరూపించే సత్తా మీకుందా..? - పవన్ కళ్యాణ్ ఎక్కడ పోటీ చేసినా చిత్తుగా ఓడిపోతారు - గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

లబ్దిదారులతో మాట్లాడుతున్న గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

జగనన్న లే ఔట్‌లో పర్యటిస్తున్న, పరిశీలిస్తున్న మంత్రి జోగి రమేష్

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

జగనన్న లే ఔట్లలో ఇళ్ల నిర్మాణాలు జరగలేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరూ ఒకసారి అనంతపురం రూరల్ మండలంలో ఆలమూరు జగనన్న లే ఔట్‌కు వచ్చి చూడాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మండి పడ్డారు. మంగళవారం ఎమ్మెల్యేలు తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ప్రభుత్వ వైద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రెటరీ అజయ్ జైన్, కలెక్టర్ నాగలక్ష్మి, వైకాపా నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి తదితరులతో కలిసి మంగళవారం ఆలమూరు జగనన్న లే ఔట్‌ను పరిశీలించారు. ముందుగా లబ్దిదారులతో మాట్లాడారు. ఇల్లునిర్మించుకుంటున్న లబ్దిదారులతో సంతోషం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లకు అవసరమైన సిమెంట్‌పెళ్లలు తయారీకి ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీని మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సంస్థపై ఎల్లో మీడియా తప్పుడు కథనాలు రాసిందన్నారు. ఎక్కడైనా ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు నిరూపిస్తారా..? ఆ సత్తా మీకుందా..? అని మంత్రి ప్రశ్నించారు. ఛాలెంజ్ చేస్తున్నామన్నారు. పేమెంట్లు లబ్దిదారుల అకౌంట్లలో జమా అవుతాయన్నారు. అది కూడా తెలుసుకోలేని పనికి మాలిన మీరు ఏదో జరిగిపోతోందంటూ మొదటి పేజీ వార్తలు రాయిస్తూ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రకు తెర తీశారన్నారు. ప్రజలు మిమ్మల్ని క్షమించరన్నారు. జగనన్న పేదల కసం కొనుగోలుచేసిన లే ఔట్లలోకి వచ్చి మాట్లాడేందుకు సిగ్గు లేదా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ అండ్ కో ఎంత మంది కలిసి వచ్చినా జనం గుండెల్లో చిరస్తాయిగానిలిచిపోయి జగన్‌ప్రభుత్వాన్ని ఇంచు కూడా కదలించ లేదన్నారు. ఇది రాసిపెట్టుకోండి.. 151 నుంచి 175 స్థానాల్లో గెలవబోతున్నామన్నారు. క్పులో చంద్రబాబు, వాళ్ల అబ్బాయి మంగళగిరిలో, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ భీమవరం, గాజువాకల్లో ఎక్కడ నిలబడినా చిత్తుచిత్తుగా వైకాపా అభ్యర్థుల చేతుల్లో ఓడిపోతారన్నారు.

ప్రజల దగ్గరికి అధికారులు వెళ్లాల్సిందే

మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్ తదితరులు

- పేదలకు గృహ నిర్మాణం లక్ష కోట్ల మహాయజ్ఞం
- మొదటి అడుగు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిదే...!
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం ఆషామాషీ వ్యవహారం కాదని, లక్ష కోట్ల ప్రభుత్వం చేస్తోన్న మహా యజ్ఞమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న 21 లక్షల ఇళ్ల కోసం నిర్మాణ వ్యవసాయం రూ.40,000 కోట్లు, భూసేకరణ వ్యయం రూ.25,000 కోట్లు, జగనన్న కాలనీలలో మౌలిక వసతుల కల్పన వ్యయం 34,000 కోట్లు, వెరసి దాదాపు లక్ష కోట్ల వ్యయంతో నిర్విరామంగా మహా యజ్ఞం జరుగుతోందన్నారు. రాప్తాడు మండలంలోని ఆలమూరు లే అవుట్‌ను సందర్శించిన అనంతరం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, గృహ నిర్మాణ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషాశ్రీచరణ్, రాష్ట్ర హౌసింగ్ శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.... ఈ మహా యజ్ఞాన్ని విజయవంతంగా పూర్తి చేయాలంటే అధికారుల సహకారం అవసరమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ఎన్నికలూ లేని సమయంలో ప్రభుత్వం గడపగడపకు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించే కార్యక్రమం చేపట్టిందని, అధికారులు సైతం ప్రభుత్వ అడుగుజాడల్లో నడిచి ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. జిల్లా కలెక్టర్ నుంచి గ్రామ-వార్డు స్థాయిలో వాలంటీరు వరకు ప్రతి ఒక్కరూ వాళ్ల స్థాయిలో క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దేశ వ్యాప్తంగా కోటి 30 లక్షల ఇళ్లు మంజూరైతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి కారణంగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే 21 లక్షల ఇళ్లు మంజూరయ్యారు. అదే కృషి , అదే నిబద్ధత అధికారులు సైతం చూపించాలన్నారు.

మొదటి అడుగు తోపుదుర్తిదే..

ఇళ్లు కట్టుకోలేని పేదల కోసం ప్రభుత్వమే ఇళ్లు కట్టించాలని నిర్ణయం తీసుకుని కాంట్రాక్టర్ల వద్దకు వెళితే గిట్టుబాటు కాదని ఒక్కరు కూడా ముందుకు రాని పరిస్థితి ఉండిందని మంత్రి తెలిపారు. అలాంటి సమయంలో రూ.2,15,000ల ఖర్చుతో ఇళ్ల నిర్మాణాలు చేపడుతామని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నిర్వహిస్తున్న సంస్థ ముందుకు రావడంతో మరో 350 సంస్థలు ఈ మహాయజ్ఞంలో భాగస్వామ్యం కోసం ముందుకొచ్చాయన్నారు.

శాఖల మధ్య సమన్వయం అవసరం : హౌసింగ్ స్పెషల్ సీఎస్ అజాయ్ జైన్

2023 డిసెంబర్ నాటికి మంజూరైన 21 లక్షల ఇళ్లను జగనన్న కాలనీలలో పూర్తి స్థాయి మౌలిక వసతులతో పూర్తి చేసేందుకు హౌసింగ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్‌శాఖ, ప్రజావైద్యం, పంచాయితీ రాజ్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలి. గ్రామ/వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న కొందరు ఇంజినీర్లు ఇళ్ల నిర్మాణాల అంశం తమ పరిధిలోనిధి కాదన్నట్టు వ్యవహరిస్తున్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం.

కార్యక్రమానికి హాజరైన నాయకులు, ప్రజలు, అధికారులు

గుంతకల్లులో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల సమస్యలు పరిష్కరించండి : ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గతంలో ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారి ఇళ్ల స్థానాల్లో తిరిగి ఇతరులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇళ్లు కోల్పోయిన వారికి గతంలో లబ్దిదారులుగా ఉన్నట్టు ఆన్‌లైన్ రికార్డులు చెబుతున్నాయి. దాంతో ఇల్లు కోల్పోయిన వారికి ఇళ్ల పట్టా ఇవలేని పరిస్థితి వచ్చింది. అలాంటి కుటుంబాలు 4వేల వరకు ఉన్నాయి. వారికి న్యాయం చేయండి.

నిర్మాణాలకు అనుకూలంగా లేని ప్రాంతాల వారికి ప్రత్యామ్నాయం చూడండి : ఎమ్మెల్యే అనంత వెంటరామిరెడ్డి

కామారపల్లిలో ఇచ్చిన పట్టాల్లో భౌగోళిక కారణాల వల్ల ఇళ్లు నిర్మించుకోలేని పరిస్థితి ఉంది. కొడిమి, ఉప్పర పల్లి గ్రామాల్లో కోర్టు కేసుల వల్ల ఇళ్ల నిర్మాణాలు జరగడం లేదు. ఇటువంటి చోట ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో పట్టాలు ఇచ్చే అవకాశం పరిశీలించాలి. మొదటి ఫేజ్‌లో ఓటిఎస్ కట్టనివారు ఇప్పుడు కడతామని ముందుకు వస్తున్నారు. వారి కోసం టతిరిగి ఓటిఎస్ సెకంట్ ఫేజ్ నిర్వహించాలి.

డంప్ యార్డులు ప్రతి మండలంలో ఉండాలి : ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

లే అవుట్‌లలో నిర్మాణ వ్యయం ఖర్చు తగ్గించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ఇసుక డిపోలు కాలనీలకు దగ్గరగా ఉండే లా చూడాలి. నియోజక వర్గం వారిగా కాకుండా ఎక్కువ ఇళ్లు మంజూరైన ప్రాంతాలకు డంప్ యార్డు అందుటులో ఉండేలా చూడాలి. బిల్లు కోసం లబ్దిదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకునే అధికారుపై చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, వై.వెంకట్రామిరెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, ఆహుడా చైర్ పర్సన్ మహాలక్ష్మి శ్రీవాస్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహితీ తదితరులు పాల్గొన్నారు.

31 వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీసత్యసాయి విమానాశ్రయం

-ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్, ఆర్.జె.రత్నాకర్

కేక్ కట్ చేస్తున్న జిల్లా కలెక్టర్. చిత్రంలో ఆర్.జె.రత్నాకర్ తదితరులు

శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:

భగవాన్ శ్రీసత్యసాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తి నందు శ్రీసత్యసాయి విమానాశ్రయం నిర్మితమై 31 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్‌లు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సరిగ్గా నవంబర్ 15 1990లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చేతుల మీదుగా ఈ విమానాశ్రయం ప్రారంభించబడిందని పుట్టపర్తి ఏయిర్‌పోర్టు డైరెక్టర్ సాయినాథ్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, ఏయిర్‌పోర్టు డైరెక్టర్ సాయినాథ్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, మున్సిపల్ ఇంజనీర్, విమానాశ్రయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం చేయాలి

- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ

సోమందేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త

అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తించాలని పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండలంలోని మండ్లి పంచాయితీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయితీ పరిధిలో మండ్లి ఎస్సీ కాలనీ రూ కలపల్లి, కొల్లకుంట గ్రామాల్లో కార్యక్రమం జరగగా స్థానిక సర్పంచు మండ్లి కిష్టప్ప ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటినీ ఎమ్మెల్యే సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలియజేశారు. పేదలు ఉన్నత స్థాయికి చేరేందుకే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలను ఆయా కుటుంబాలకు అందిస్తున్నారని తెలియజేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దాదాపు 100 రోజులు దిగ్విజయంగా త్వరలో పూర్తి చేసుకోనున్నట్లు ఆయన తెలిపారు. అనేక ప్రాంతాల్లో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతూ ఎక్కడికక్కడ అధికారులను అప్రమత్తం చేశారు. కార్యక్రమంలో మండ్లి సర్పంచు కిష్టప్ప, వైసీపీ నాయకులు కంబాలప్ప, డీలర్ నారాయణతో పాటు పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

ప్రజా సంక్షేమం జగనన్నతోనే సాధ్యం - ఎంఎల్ఎ తిప్పేస్వామి

గుడిబండ, నవంబర్ 15 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని ఫళారం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం మన ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమని అన్నారు. ఈ క్రమంలో ఆయన ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రబుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు సతీష్, ఎంపిపి రాధమ్మ, జడ్పిటిసి భూతరాజు, ఎంపిడిఓ రామారావు, ఏఓ నారాయణప్ప, తహశీల్దారు మహబూబ్‌పీరా, ఆర్ఐ మహబూబ్ బిలాల్, ఈఓఆర్డి నాగరాజునాయక్, వ్యవసాయ అధికారి తిమ్మప్ప, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ సురేష్, సర్పంచులు యంజారేగౌడ్, రంగస్వామి, జగదాంబ క్రిష్టప్ప, ఫీల్డ్ అసిస్టెంట్లు చిగతుర్పి మంజు నాథ్, జయరాం, రమేష్, వైకాపా నాయకులు శివకుమార్, ఓబన్న, పాండు ఈరన్న, రామచంద్ర, రమేష్ తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మంత్రి జోగి రమేష్‌కు స్వాగతం పలికిన బిసి రమేష్‌గౌడ్

- గజమాలతో ఘన సత్కారం

అనంతపురం సిటీ, నవంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌కు బిసి సంఘాల జేఏసి రాష్ట్ర కన్వీనర్ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. బెంగుళూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉండి జిల్లా సరిహద్దు వరకు మంత్రితో కలిసి విచ్చేసిన బిసి రమేష్‌గౌడ్, బిసి సంఘాల నేతలతో కలిసి మరూరు టోల్‌గేట్ వద్ద క్రేన్‌తో ఏర్పాటు చేసిన భారీ గజమాలతో మంత్రి జోగి రమేష్‌ను సత్కరించారు. అక్కడి నుంచి భారీ బైక్ ర్యాలీతో మంత్రి కాన్వాయ్ ముందు బిసి సంఘాల నేతలు తరలి వచ్చారు. అనంతరం సాయంత్రం బిసి రమేష్‌గౌడ్ ఇంటిలో అల్పాహార విందుకు మంత్రి జోగి రమేష్‌తోపాటు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, ప్రభుత్వ విద్యాశాఖ సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిలు హాజరు కాగా మంత్రి బిసి రమేష్‌గౌడ్ నివాసం వద్ద భారీ గజమాలతో బిసి నేతలు మంత్రికి స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో బిసి సంఘాల నేతలు లక్ష్మినారాయణ, జోగి రాజేంద్ర, హరి, భాస్కర్, విష్ణు, కేశవ, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్‌ల ద్వారా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎమ్మెల్యేకు గజమాలతో ఆహ్వానిస్తున్న వైసిపి నాయకులు

గాండ్లపెంట, నవంబర్ 15, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సోమయాజులపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని సోమయాజులపల్లి, వేపలకుంట, బోల్లిగట్లపల్లి, ఎర్రచేన పల్లి గ్రామాల నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి అక్కడి ప్రజలు పూలమాలలతో,మంగళహారతులతో స్వాగతం ప లికారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధగా ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలు వేపలకుంట చెరువు మరవ రహదారికి అడ్డంగా ఉందని, రాకపోకలుకు ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఇరిగేషన్ ఇంజనీర్‌తో మాట్లాడి ఎస్టిమేట్ సిద్ధం చేయాలని సూచిస్తూ రూ. 5లక్షల రూపాయలతో పైపు కల్వర్టు వేయిస్తామని హామీ ఇచ్చారు. పొజీషన్ సర్టిఫికెట్స్ కావాలని ఎమ్మెల్యేను కోరగా అవసరమైన వారికి పొజీషన్ సర్టిఫికెట్స్ పంపిణీ చేయాలని విఆర్ఓను ఆదేశించారు. సిమెంట్ కాంక్రీట్ రోడ్లను వేయించాలని ఎమ్మెల్యేకు తెలపగా అవసరమైన చోట రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. కొన్ని భూ తగాదాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తహసిల్దార్‌తో మాట్లాడి వాటిని విచారించాలని ఆదేశించారు.

హౌసింగ్ కోసం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమం నేడు సోమయాజులుపల్లి గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. పెన్షన్‌లు, రైతు భరోసా, చేయూత, ఆసరా వంటి 33 సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అర్హులైన ప్రతి ఒక్కరి గడప గడపకు వాలంటీర్‌ల ద్వారా చేరవేయడం జరుగుతున్నదన్నారు. అన్ని కులాలు, మతాలు, వర్గాలకు, పార్టీలకు అతీతంగా ప్రామాణికంగా లబ్దిదారులు ఎంపిక చేయడం జరుగుతున్నదన్నారు. గతంలో చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు జన్మభూమి కమిటీల ద్వారా ఏ విధంగా వివక్షతన చూపారో ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. అటువంటి పరిస్థితి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎక్కడా కూడా లేకుండా అర్హులైన లబ్దిదారుల ఇంటికి సంక్షేమ పథకాలు చేరువేసే కార్యక్రమాలు చేపట్టారన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా గల అప్రోచ్ రోడ్లను పెద్దఎత్తున వేయడం,చెరువులకు నీటిని నింపడం, నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులు ఆధునీకరణ చేపటట్డం జరుగుతున్నదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిజగన్‌మోహన్, ఎస్ఎండి ఇస్మాయిల్, వైస్ ఎంపిపిలు గంగోజమ్మ, ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పి కోఆప్షన్ ఫయాజ్‌అలీ, గజ్జల రవీంద్రారెడ్డి, ఎపిపి రామ్మోహన్‌రెడ్డి, ఆర్‌బికే చైర్మెన్ శంకర్ నాయుడు, సర ్పంచ్‌లు రవీంద్రనాయక్, ఉత్తన్న, నాగభూషణ్‌రెడ్డి, ఆంజినేయులు, సుధాకర్‌రెడ్డి, ఆంజినేయులు, గజ్జల సిద్దార్థరెడ్డి, యూనస్, ఎంపిటిసిలు సోమశేఖర్‌రెడ్డి, మహమ్మద్ ఇక్బాల్, మాజీ డైరెక్టర్ నరసింహులు, మాజీ ఎంపిపి కొండారెడ్డి, మాజీ కోఆప్షన్ సికిందర్, కొండయ్య, మైనద్దీన్,గజ్జల లోకేష్‌రెడ్డి, హుస్సేన్ పీరా, సోషల్ మీడియా ప్రతినిధి భూసనగారి సూర్యశేఖర్‌రెడ్డి, రాజారెడ్డి, రాంప్రసాద్‌నాయక్, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సొంతింటి కలను సాకారం చేయండి

- మంత్రిని కోరిన జెఎన్‌టియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

అనంతపురం సిటీ, నవంబర్ 15 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలందరికీ సొంతిళ్లను అందిస్తున్నారని అందులో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా అవకాశం కల్పించి తమ సొంతింటి కలను సాకారంచేయాలని జోగి రమేష్‌ను జెఎన్‌టియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కోరారు. నగరానికి విచ్చేసిన మంత్రి జోగి రమేష్‌ను జెఎన్‌టియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జెఎన్‌టియులో ఔట్‌సోర్సింగ్ విభాగంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు అత్యధికంగా ఉన్నారని, తక్కువ ఆదాయంతోనే చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తమకు సొంతిళ్లు లేక ఎన్నో ఏళ్లుగా అద్దె గృహాల్లో నివశిస్తున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ జగనన్న ఇంటి పట్టాలలో అవకాశం కల్పించి ఇంటి స్థలంతోపాటు గృహాన్ని నిర్మించి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ నేతలు శిరీష్‌రెడ్డి, కిష్టయ్య, దివాకర్, రమణ, పవన్‌కుమార్, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జోగి రమేష్‌కు వినతిపత్రం అందిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

సూపర్ స్టార్ కృష్ణకు టీడీపీ నేతల ఘన నివాళులు

సూపర్‌స్టార్ కృష్ణకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త : నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు నాలుగు దశాబ్దాల సినిమా జీవితంలో నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా ఒక సాహస వంతమైన ప్రయాణం చేసిన సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల సంతాపం తెలిపి సూపర్ స్టార్ కృష్ణ మరణం తెలుగు వారికి, చిత్ర పరిశ్రమకు తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనస్పూర్తిగా ప్రార్థిస్తున్నట్లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్లు దొడగట్ట నారాయణ, మోరేపల్లి మ ల్లికార్జున, పట్టణ అధ్యక్షులు మురళీ, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి కొల్లప్ప, జిల్లా కార్యదర్శి తలారి సత్యప్ప, రాష్ట్ర రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మినారాయణ, గోళ్ల ఎంపిటిసి ఓబయ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి విరుపాక్షి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఒంటిమిద్ది సత్తి, వడ్డే నాగరాజు, బిక్కి గోవిందరాజులు, ఐటిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతనేని మధు, మోరేపల్లి రాము, భోగేష్, నూరు మహ్మద్, బంట్రోతు మంజు, కొంగర తిమ్మప్ప చౌదరి, దొడగట్ట రామరాజు, పోస్ట్ పాలన్న, మాజీ డీలర్ బాబాఫకృద్దీన్, నర్సాప్ప, మంజునాథ్‌రెడ్డి, ఓబన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలపల్లిలో ఉపాదిహామి పనులను పరిశీలించిన ఏపిఓ అప్పస్వామి

ఉపాదిహామి పనులను పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మన ముద్రం నవంబర్ 15 ప్రభాత వార్త, : పిల్లలపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాదిహామి పనులను మంగళవారం ఏపిఓ అప్పస్వామి పరిశీలించారు. కూలీల హాజరును తప్పనిసరిగా ఈ మస్టర్‌లో నమోదు చేయాలని అన్నారు ప్రతి కూలీకి రూ 257 కూలీ వచ్చేలా పనులు చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు 6 గంటలనుండి 11గంటలవరకు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఎక్కడా పనులలో అవినీతి జరుగకుండా పనులు చేపట్టాలని సూచించారు

లోక్‌అధాలత్‌లో రాజీమార్గం..సమాజంలో ప్రశాంత వాతావరణానికి నాంది

కుందుర్కి, నవంబర్, 15, ప్రభాతవార్తః సమాజంలో ఏవక్తి అయిన స్వేచ్ఛా జీవితాన్ని కోరుకుంటారని సవాస దోషాలవల్ల అసంఘీక కార్యకలా పాలవైపు మొగ్గు చూపడంతో కేసులలో ఇరుక్కుపోవడం కోర్టుల చుట్టు తిరగడం మంచిది కాదని నైతి కవిలువలతో సమాజంలో రాణించాలని మార్పు దిశగా నడవాలని చిన్న నేరాలే పెద్ద నేరాలుగా మారుతావని ప్రభాతవార్తతో సబ్‌ఇన్స్పెక్టర్ పి క్రిష్ణమూర్తి ప్రభాతవార్తతో పేర్కొన్నారు స్టేషన్ కుసంబందించి లోక్‌అధాలత్‌లో యస్‌ఐఆర్ కట్టిన 46 కేసులు పిట్టి కేసులు పాతవి దాదాపు 124, 300 మందికి రాజీమార్గంలో పరిష్కారం దొరికింది అని పేర్కొన్నారు కేసులకు సంబందించి 6లక్షలా 74 వేలా 560రు,సీజుచేసిన మొత్తం కోర్టులో డిఫాజిట్ చెయ్యడం జరిగింది అని పేర్కొన్నారు ప్రతి 2నెలలకు ఒకసారి లోక్‌అధాలత్ నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

డి.హిరేహాళ్ నవంబరు 15 ప్రభాతవార్త : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వ్యాధుల బారిన పడిన వారు వెంటనే వైద్యులను సంప్రదించాలని సర్పంచు రాళ్ళ రామలక్ష్మి గ్రామస్థులకు సూచించారు. మంగళవారం ఆమె వైద్య సిబ్బందితో పాటు డి.హిరేహాళ్ మండలం కూడ్లూరు గ్రామంలో పర్యటించి సీజనల్ వ్యాధుల బారిన పడిన రోగులను, గ్రామ ప్రజలు పరామర్శించారు. అనంతరం గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్ళి జ్వరం బారిన పడ్డ రోగులకు మందులు పంపిణీచేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సీజనల్ వ్యాధులు ప్రభల కుండా గ్రామంలో ఫాగింగ్, యాంటీ లార్వా లాంటివి చేయించి సీజనల్ వ్యాధులను నివారించాలని సర్పంచు వాలంటీర్లకు సూచించారు. గ్రామాల్లో వ్యాధులు ప్రభలి ప్రజలు అధిక సంఖ్యలో జ్వరాల బారిన పడక ముందే వైద్యాధికారి జస్వంత్, వైద్య సిబ్బంది దృష్టికి సమాచారం చేరవేయాలని సర్పంచు ఆశా కార్యకర్తలను ఆదేశించారు. రోగులకు మందుల పంపిణీ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

55వ గ్రంథాలయ వారోత్సవాలు

పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

కణేకల్లు, నవంబర్ 15 ప్రభాతవార్త : కణేకల్ శాఖ గ్రంథాలయంలో మంగళవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. చినిగిన చొక్కా అయినా తొడుక్కో.. ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచి మాటతో పుస్తకం విలువను పుస్తకం ఆవశ్యకతను గురించి తెలుపుతూ పుస్తకం ఒక మంచి నేస్తం అని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని, నేటిచరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం, అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకమని ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ పుస్తక ప్రదర్శనలో స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి వినోదానికి సంబంధించిన పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు, కథల పుస్తకాలు, ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి టి.వన్నూరు స్వామి, స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రంథాలయ పాఠకులు, ప్రజలు టి.వన్నూరుస్వామి గ్రంథాలయ అధికారి పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ రామారావు

ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ రామారావు

గుండిబండ, నవంబర్ 15 ప్రభాతవార్త : మండల పరిధిలోనిచిగతుర్పి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపిడిఓ రామారావు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజువారీ కూలీ 257 రూపాయలు వచ్చే విధంగాకూలీలు పనిచేయాలని అదే విధంగాకొత్త పనులను గుర్తించికూలీలకు పనులు కల్పించాలని అలాగే కూలీల హాజరు శాతం పెంచాలని, జాబ్ కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజుల పనిదినాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మారేగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ తదితర ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి - టిఎన్ఎస్ఎఫ్

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, నవంబర్ 15 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షిలో రోడ్డు ప్రమాదాలు అరికట్టాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మంగళవారం తహశీల్దార్ బాబుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాపురం అభి మాట్లాడుతూ వందలాది మంది విద్యార్థులు రోడ్డు మార్గంలో వెళుతుంటారని, ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని పాఠశాలలు, కళాశాలలకు వెళుతుంటారని రోడ్డు రవాణా అధికారులు సరైన ఇండికేటర్లు, స్కూల్ గేట్ల వద్ద స్పీడ్‌బ్రేకర్లు, జీబ్రాలైన్స్, స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో టిఎన్ఎస్ఎఫ్ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాపురం అభి, లేపాక్షి మండల ఉపాధ్యక్షుడు దావూద్‌బాష, సోము, వర్ధన్, యుగంధర్, తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు - పుస్తకప్రదర్శన

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసిన దృశ్యం

లేపాక్షి, నవంబర్ 15 ప్రభాతవార్త : గ్రంథాలయంలో మంగళవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలల్లో భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు గ్రంథాలయ అధికారి జయసింహరాజు తెలిపారు. పుస్తక ప్రదర్శనలో స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించి పుస్తకాలు, విజ్ఞానం, వినోదానికి సంబంధించి పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు, కథల పుస్తకాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకం ఒక మంచి నేస్తమని పుస్తకాలు చదివే అలవాటు చిన్నప్పటి నుండి అలవర్చుకోవాలని, నేటి చరిత్ర బావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకమన్నారు. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు పడిపే సాధనమే పుస్తకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు గంగరాజు, కృష్టప్ప, పెద్దయ, హరిప్రసాద్, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ఎమ్మెల్యే బాలకృష్ణ ధ్యేయం

వైద్యశిబిరానికి హాజరైన ప్రజలు

లేపాక్షి, నవంబర్ 15 ప్రభాతవార్త : హిందూపురం నియోజకవర్గం పరిధిలోని ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా వుండాలన్నదే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ధ్యేయమని లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం లేపాక్షి పంచాయతీ పాతూరులో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఆదేశ్‌బాబు మాట్లాడుతూ ప్రజలు ఫ్లోరైడ్ నీటిని సేవించడం వల్ల పలు రకాల వ్యాధులకు గురవుతున్నారన్నారు. ప్రధానంగా కీళ్లనొప్పులు, కండరాల నొప్పులు, ఒళ్లు నొప్పులతో పాటు సీజనల్ వ్యాధులైన తలనొప్పి, జలుబుతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి అవసరమైన పరీక్షలను నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో శ్రీరామప్ప, డిష్ మంజు, జగన్‌మోహన్‌రెడ్డి, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

మాట్లాడుతున్న సత్యసాయి సేవాసమితి సభ్యులు

లేపాక్షి, నవంబర్ 15 ప్రభాతవార్త : భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ఆశీస్సులతో 97వ జయంతి సందర్భంగా వివిధ పాఠశాలల్లోని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి మంగళవారం సత్యసాయిసేవా సమితి రామకృష్ణ ఆధ్వర్యంలో బహుమతులు అందచేశారు. అదేవిధంగా వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయిసేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తకప్రదర్శన

పుస్తకపఠనం చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, నవంబర్ 15 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గ్రంథాలయంలో మంగళవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. 55వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పుస్తకప్రదర్శన ఏర్పాటు చేసినట్లు గ్రంథాలయ అధికారి మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుస్తకం విలువను తెలుసుకోవాలన్నారు. పుస్తకం ఒకమంచినేస్తమన్నారు. పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటి నుండి అలవర్చుకోవాలన్నారు. నేటి చరిత్ర బావితాలకు అందించే ఒకఅద్భుతమైన రూపమే పుస్తకమన్నారు. అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతినిమనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకమని విద్యార్థులకు తెలియచేశారు. పుస్తక ప్రదర్శనలో స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన పుస్తాకాలు, విజ్ఞానానికి సంబందించిన పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు, కథల పుస్తకాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ శ్రీనివాసులు, అమీర్‌బాష, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

శ్రీసాయిబాబా ఆలయంలో హుండీ పగలగొట్టిన దుండగులు

హుండీ పగలగొట్టిన దృశ్యం

బొమ్మనహాళ్, నవంబర్ 15 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామ సమీపంలోగల వేదావతి నది ఒడ్డున వెలిసిన శ్రీ సాయిబాబా ఆలయంలో సోమవారం అర్ధరాత్రి ఆలయంలో దుండగులు ప్రవేశించి హుండీ పగలగొట్టి అందులోని నగదు, ఆభరణాలు అపహరించుకుని పోయారని, ఆలయ పెద్ద లాలూ సాబ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సోమవారంరాత్రి 8:30 గంటలకు ఆలయానికి అర్చకులు తాళాలు వేసి వెళ్లారని మంగళవారం ఉదయం పూజల నిమిత్తమై అర్చకులు ఆలయం వద్దకు వెళ్లగా అప్పటికే ఆలయం ప్రధాన ద్వారం తెరిచి ఉందని, ఆలయం లోనికి వెళ్లి చూడగా హుండీ పగలగొట్టి ఉందని వారు తెలిపారు. హుండీ పగలగొట్టిన విషయాన్ని బొమ్మనహాళ్ పోలీసులకు రాత పూర్వకమైన ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో చిన్నారులను ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తకప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, నవంబర్ 15 ప్రభాతవార్త : స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి స్థానిక శ్రీ సరస్వతీ విద్యామందిరం ప్రధానాచార్యులు కరణం తిరుమలరావు పాల్గొని ప్రసంగిస్తూ పుస్తకం ఒక మంచి స్నేహితుడుగా ఉపయోగపడుతుందని, విరామ సమయాల్లో పుస్తక పఠనం వల్ల అనేక విజ్ఞాన విషయాలను అవగాహన చేసుకోవచ్చని, ప్రధానంగా విద్యార్థులు పుస్తకపఠనాన్ని అలవర్చుకుంటే జీవితంలో అనేక విషయాల పట్ల అవగాహనతో పాటు పలు అంశాలపై జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ పుస్తక పఠనం విద్యార్థుల భవితవ్యానికి ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేశవ, మంజుళ, గ్రంథాలయాధికారి శ్రీనివాసులు, గ్రంథాలయ సిబ్బంది ఉమామహేశ్వరీ, విద్యామందిరం విద్యార్థులు పాల్గొన్నారు.

సూపర్‌స్టార్ కృష్ణ మరణం కళారంగానికి తీరని లోటు

సూపర్‌స్టార్ కృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, నవంబర్ 15 ప్రభాత వార్త : సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ మరణం సీనీ కళారంగానికి తీరిని లోటని, ఎన్నో సందేశాత్మక చిత్రాలతో పాటు రాజకీయ నాయకుడుగా మాజీ పార్లమెంటు సభ్యుడుగా ప్రజాసేవలకు అంకితమైన సేవలు అందించారని వివిధ రాజకీయపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం స్థానిక వాల్మీకి సర్కిల్‌లో నటుడు కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి అయన సినిమా, రాజకీయ రంగాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సుధీర్, గోపారం శ్రీనివాసులు, బిజెపి ఇన్‌చార్జి ముప్పూరి దేవరాజ్, వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిశోర్‌కుమార్, కౌన్సిలర్లు లక్ష్మన్న, కృష్ణసేవా అధ్యక్షులు చిన్న నాగప్ప, శ్రీరాములు, బిక్కి హరి, టీచర్ ఫల్గుణప్రసాద్, పరమేశ్వర, పూల గోవిందు ఎర్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న వారిలో ఇద్దరు మృతి

- మృతి చెందిన కుటుంబాలను పరామర్శించినమాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

మృతదేహాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

మన్సూరు బాషా ఫైల్‌ఫోటో

బొమ్మనహాళ్, నవంబర్ 15 ప్రభాతవార్త : మండలపరిధిలోని ఉంతకల్లు గ్రామానికి చెందిన సలీమ్‌బాషా, షేకన్‌బి, మన్సూరు బాషా, శుక్రవారం 11వ తేది ఉదయం పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం చేసుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. మంగళవారం మన్సూరు బాషా, షేకన్‌బి బళ్లారి ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులునిర్ధారించారు. మిగిలిన సలీమ్‌బాషాపరిస్థితి విషమంగా ఉందని వైద్యుల ద్వారా సమాచారం తెలిసింది. వీరి మృతి కుటుంబకలహాల వల్లే జరిగిందని, పూర్తి వివరాలు విచారణలో తేలుతుందని రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్ తెలిపారు. మృతి చెందిన వారిని పోస్టు మార్టంనిమిత్తమై పంపినట్లు తెలిపారు.

మృతి చెందిన కుటుంబాలను ఓదార్చిన మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు : బళ్లారి నీమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన షేకన్‌బి, మన్సూరుబాషా మృతదేహాలను మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మృతి చెందిన వారికి ఒక్కొక్కరికీ రూ.25లక్షలు ప్రభుత్వం వెంటనే అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వారు తెలిపారు.

కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా -సామకోటి ఆదినారాయణ

విద్యార్థులకు పంపిణీ చేసిన జెర్సీలతో సామకోటి ఆదినారాయణ, కళాశాల అధ్యాపక బృందం

బుక్కపట్నం రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతుగా తోడ్పాటు అందిస్తానని తెలుగుదేశం పార్టీ శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ హామీ ఇచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల క్రీడాకారులకు జెర్సీలను ఆయన ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.లక్ష్మయ్య మాట్లాడుతూ, తమ కళాశాలకు పక్కా భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ముఖ్యంగా కళాశాల యందు మరుగుదొడ్లలలో ఫోరింగ్ సరిగా లేకపోవడంతో మహిళలు, విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలియజేశారు. దీనిపై స్పందించిన సామకోటి ఆదినారాయణ మరుగుదొడ్లకు సరిపడ టైల్స్ వేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో కళాశాల బృందం ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కబడ్డీ క్రీడాకారులు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు కలసి సామకోటి ఆదినారాయణను సన్మానించారు. ఈ సమావేశంలో తెదెపా నాయకులు సయ్యద్ బాషా, ఈశ్వరయ్య, వెంకట నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ ఆదినారాయణ, ఓబయ్య, దస్తగిరి, చంద్రమోహన్, వెంకటక్రిష్ణయ్య, ఆనంద్, నాగేంద్ర, వినయ్, రాజశేఖర్, వెంకటేశులు, బోధనేతర సిబ్బంది, రామాంజినేయులు, శంకర, హరీష్ పాల్గొన్నారు.

కృష్ణ మృతి సినీపరిశ్రమకు తీరనిలోటు

కృష్ణ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అభిమానులు

హిందూపురం టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త : కృష్ణ మృతి సినీపరిశ్రమకు తీరనిలోటని మాజీ మార్కెట్ యార్డ చైర్మన్ కొండూరు మల్లికార్జున అన్నారు. మంగళవారం అంబేద్కర్ కూడలి వద్ద సూపర్‌స్టార్ కృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ సినీరంగంలో, రాజకీయ సేవా కార్యక్రమాల్లో కృష్ణ ఆదర్శంగ నిలిచారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కబేళాలపై దాడి

గోశాలకు గోవులు తరలిస్తున్న దృశ్యం

హిందూపురం, నవంబర్ 15 ప్రభాతవార్త : హిందూపురం మున్సిపల్ పరిధిలోని పరిగిరోడ్డులో అనధికారికంగా నిర్వహిస్తున్న కబేళాలపై మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. అక్కడ వున్న గోవులను గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తూ కబేళాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కబేళాల నిర్వహణ కోసం వుంచిన షెడ్లను పోలీసుల సమక్షంలో తొలగించారు.

మంత్రిని కలిసిన రాష్ట్ర వైసిపి యువజన ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్

మంత్రిని సన్మానిస్తున్న ప్రశాంత్‌గౌడ్, తదితరులు

చిలమత్తూరు, నవంబర్ 15 ప్రభాతవార్త : బెంగుళూరు హైవే మీదుగా బాగేపల్లి టోల్‌గేట్ వద్ద రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి జోగి రమేష్‌గౌడ్‌ని రాష్ట్ర వైసిపి యువజన ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్ కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రిని గజమాలతో సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్, కిరణ్‌గౌడ్, నవీన్, వైసిపి కార్యకర్తలు వున్నారు.

17లోపు స్కూల్ ఇన్నోవేషన్ ప్రోగ్రాంకు దరఖాస్తు చేసుకోండి

కొత్తచెరువు, నవంబర్ 15, ప్రభాతవార్త : ఈ నెల 17వ తేదిలోపు పాఠశాల విద్యాశాఖ మరియు యూనిసెఫ్ సంయుక్తంగా అమలు చేస్తున్న స్కూల్ ఇన్నో వేషన్ ప్రోగ్రాం(సిప్)కు అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఎపిఎంఎస్, కెజిబివి, ఎపిఆర్ఎస్, యంజెపి, రెసిడెన్షియల్ తదితర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి మీనాక్షమ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. పాఠశాల స్థాయిలో ఈ కార్యక్రమం అమలుకు ఒక ఉపాధ్యాయున్ని మెంటారుగా నియమించాలని, విద్యార్థులలో పరిశోధనాసక్తిని పెంచి, ఆవిష్కరణ నైపుణ్యాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో నిర్వహించబోతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఉన్నత పాఠశాల విధిగా నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం యూనిసెఫ్ వారు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే శిక్షణా తరగతులకు హాజరు కావాలన్నారు. సిప్ కార్యక్రమాన్ని ప్రతి ఎంఇఒ, సిఆర్‌పిలు వారి మండలాల్లో పాఠశాల సముదాయంలో 100% అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

ఎస్‌పి మర్యాదు పూర్వకంగా కలుసుకున్న డిఎస్‌పి

జిల్లా ఎస్‌పి రాహులదేవ్ సింగ్‌ను కలుసుకున్న డిఎస్‌పి టి.డి.యశ్వంత్

పుట్టపర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం గత వారం చేపట్టిన డిఎస్‌పిల సాధారణ బదిలీలో భాగంగా పుట్టపర్తి సబ్ డివిజన్ పోలీస్ అధికారిగా వచ్చిన టిడి.యశ్వంత్ బాధ్యతలు స్వీకరించిన విషయం విధితమే. ఈ సందర్భంగా మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్‌ను డిఎస్‌పి మర్యాదపూర్వకంగా కలుసుకొని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి ఆయనను అభినందించి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించినట్లు తెలుస్తున్నది.

సూపర్‌స్టార్ కృష్ణ మృతి పట్ల పల్లె సంతాపం

పుట్టపర్తిటౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త

ప్రముఖ సినీ నటుడు సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సంతాపం వెలిబుచ్చారు. మంగళవారం పల్లె

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న సచివాలయ ఉద్యోగులు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో 55వ అంతర్జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం లైబ్రేరియన్ రాజబాబు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గ్రంథాలయంలోని పురాణాలు, హితిహాసాలు, నవలలు, కాంపీటీషన్ పరీక్షల మెటీరియల్, వివిధ దినపత్రికలను ప్రదిర్శించారు. పుస్తక పఠనం ద్వారా మేధోశక్తి పెంపొందుతుందని గ్రంథాలయాలకు సందర్శించేందుకు ప్రతి ఒక్కరూ వీలు కల్పించుకుని రావాలని పాఠకులను ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, సహాయకుడు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు తప్పని త్రాగునీటి తిప్పలు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 15, ప్రభాతవార్త

ఎంపిడిఓకు వినతి పత్రం అందచేస్తున్న మహిళలు

బోరు మోటార్లు మరమ్మత్తులు చేయకపోవడంతో త్రాగునీటి కోసం తిప్పలు పడుతున్నామని మండల కేంద్రంలోని మరవ, కొత్త మసీదు ప్రాంతం ప్రజలు మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. గత 15 రోజులుగా ఓడీచెరువులో కొన్ని బోరు మోటార్లు మరమ్మత్తులకు గురయ్యాయన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులకు తెలియచేసినా పట్టించుకోలేదన్నారు. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియకుండా ఉన్నామని త్రాగునీటి మోటార్లు మరమ్మత్తు చేయాలని కార్యాలయం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. ఎంపిడిఓ పోలప్ప నిరసనకారుల వద్ద వెళ్లి విషయం తెలుసుకున్నారు. పంచాయితీలో నిధుల కొరత కారణంగా కొంత జాప్యం జరగుతోందని ఇలాంటి సంఘటనలు పునారవృతం కాకుండా చర్యలు చేపట్టి మోటార్లు మరమత్తులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామన్నారు. వీరికి టిడిపి నాయకులు సంఘీబావం తెలియచేశారు.

వారోత్సవాల సందర్భంగా పుస్తకప్రదర్శన

తనకల్లు, నవంబర్ 15, ప్రభాతవార్త:

పుస్తక ప్రదర్శన చూపిస్తున్న గ్రంథాలయ అధికారి

మండల కేంద్రంలో గ్రంథాలయంలో మంగళవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపియూపి ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. గౌస్ అహమ్మద్ మాట్లాడుతూ పుస్తకాలు ఒక మంచి నేస్తం అని, పుస్తకాలు చదివే అలవాటును చిన్నప్పటి నుండి నేర్చుకోవాలని అన్నారు. ఈ పుస్తక ప్రదర్శనలో స్వతంత్ర సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, వివిధ రకాల పుస్తకాలు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎస్. మస్తాన్ వలి, యంపియూపి ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ గౌస్ అహమ్మద్, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించండి

తనకల్లు, నవంబర్ 15, ప్రభాతవార్త

పరిసరాలను శుభ్రం చేస్తున్న పంచాయతీ సిబ్బంది

మండల కేంద్రంలోని తారకరామనగర్ లో మంగళవారం పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి పర్యటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని జబ్బులను మటుమాయం చేయాలని, వీధులలో పర్యటించి అక్కడి అపరిశుభ్రతను గమనించి తక్షణమే పారిశుధ్య కార్మికుల చేత వీధులను శానిటేషన్ చేయించడం జరిగింది. అదేవిధంగా వీధులలో అడ్డదిడ్డంగా పెరిగిన కంపచెట్టను తొలగించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ వీధులలో దుస్తూలు ఉతకడం, పాత్రలు కడగడం చేయకూడదని అలా చేయడం వల్ల వీధులు అపరిశుభ్రం అయ్యి దోమలు పెరిగి రోగాలకు దారితీస్తుందన్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో చిన్నపిల్లలకు జ్వరాలు, జలుబు వంటి జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని నివారించాలంటే వీధులలో నివసించే అందరూ సహకరించాలని తెలిపారు. అనంతరం పారిశుధ్య కార్మికులచే వీధులలో నిల్వ ఉన్న మురుగునీటిపైన బ్లీచింగ్ పౌడర్, చల్లించి వీధులను శుభ్రం చేయించారు. ఈసందర్భంగా తారకరామనగర్ ప్రజలు పంచాయతీ అధికారులకు, సర్పంచ్‌కు తమ కృతజ్ఞతలు తెలిపారు.

మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం

సమావేశంలో పాల్గొన్న మండల వ్యవసాయ సలహా అధ్యక్షులు

నంబులపూలకుంట, నవంబర్ 15, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాయంలో జిల్లా వ్యవసాయ మండల సలహా అధ్యక్షులు అవుటాల రమణారెడ్డి ఆద్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ నాయకులు, రైతులు వేసిన ప్రతి పంటకి సలహా సూచన అందించాలి, అలాగే రైతులు వేసిన పంటను నష్టపోవడానికి కారణాలు తెలుసుకోవాలన్నారు. రాబోవు కాలంలో ప్రతి రైతు భరోసా కేంద్రం వద్ద అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, ప్రైవేటు ఫర్టిలైజర్ మందులు కొనుగోలు చేయకూడదని సలహా, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవినాయక్, ఎంపిడిఓ ఆదినారాయణ, పశువైద్యశాల డాక్టర్ ఆనంద్‌నాయక్, వ్యవసాయ అధికారి లోకేష్‌రెడ్డి,వ్యవసాయ సహాయకులు, రైతులు, రైతు భరోసా కేంద్రం చైర్మెన్ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండండి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా చైర్మెన్

గాండ్లపెంట, నవంబర్ 15, ప్రభాతవార్త:

వ్యవసాయ శాఖ అనుబంధ సంస్థలో పనిచేసే ఎంపిఈఓలు, విహెచ్ఏలు అందరూ రైతులకు అందుబాటులో ఉంటూ సమన్వయంతో పనిచేయాలని వ్యవసాయ శాఖ అగ్రి అడ్వైజరీ జిల్లా బోర్డు చైర్మెన్ రమణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఆర్‌బికే మండల చైర్మెన్ శంకర్ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన మండల వ్యవసాయ సలహా బోర్డు సమీక్ష సమావేశానికి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మెన్ రమణారెడ్డి ముఖ్య అతిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎరువులు, విత్తనాలు ఎప్పటికప్పుడు రైతులకు అందజేయాలని సూచించారు. అంతేకాకుండా రైతులతో వ్యవ సాయ సిబ్బంది సమన్వ యంతో పని చేయాలని తెలియజేశారు. సమావేశంలో ఎంపిపి జగన్‌మోహన్ మాట్లాడుతూ వారానికి ఒకసారి జరిగే సలహా బోర్డు సమావేశానికి తమకు ఎంటువంటి సమాఛారం సంబంధిత అధికారులు ఎవరూ ఇవ్వరని అసహనం వ్యక్తం చేశారు. సమా వేశంలో ఏఓ లక్ష్మిప్రియ, వైసిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పలువురు బోర్డు కమిటీ సభ్యులు, విహెచ్ఏలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ఆరా తీసిన ఎంపిడిఓ

గ్రామస్తులను విచారిస్తున్న ఎంపిడిఓ

అమడగూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం ఎంపిడిఓ షేక్ నసీమా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని ఇంటింటికి వెళ్లి ఆరా తీశారు. హౌసింగ్, పెన్షన్లు లబ్దిదారులు ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే అర్హత వుండి పథకాలు రాని వారికి లబ్దిదారుల వద్ద దరఖాస్తు ఫారాలు స్వీకరించి పథకాలు మంజూరు అయ్యేవిధంగా ఉన్నతాధికారులకు తెలియపరిచి చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, విలేజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజేశ్వరి, వాలంటీర్లు ఇంతియాజ్, రెడ్డి, బాష, ప్రతాప్, భాస్కర్, జైచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతాళలేక ఉరి కొయ్యకు వేలాడిన రైతు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 15, ప్రభాతవార్త

వెంకటరమణప్ప (ఫైల్ ఫోటో)

అప్పులబాధ తాళలేక పెట్టిన పెట్టుబడి చేతికి రాక చేసిన అప్పులు తీర్చలేక ఉరికొయ్యకు వేలాడి ఓ రైతు మృతి చెందాడు. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన కోగర వెంకటరమణప్ప(42) అనే రైతు అప్పులబాధ తాళలేక మంగళవారం ఉరి వేసుకున్నట్లు బంధువులు తెలిపారు. సదరు మృతి చెందిన రైతు వెంకటరమణప్పకు 3 ఎకరాల పొలం ఉందని అందులో పంటలను సాగు చేసి పూర్తిగా నష్టపోయాడన్నారు. స్నేహితులు, బంధువులు దగ్గర అప్పులు చేసి పెట్టుబడులు పెట్టాడనా ్నరు. అప్పులు తీర్చేందుకు గత్యంతరం లేకనే ఉరి వేసుకుని ఉంటాడని తెలిపారు. వెంకటరమణప్పకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని హైదరాబాద్, గుంటూరు, పుట్టపర్తిలో చదువుకుంటున్నారన్నారు. ఇకపై వీరు చదువులు ఎలా కొనసాగిస్తారోనని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

గ్రంథాలయంలో పుస్తకాల ప్రదర్శన

అవగాహన కల్పిస్తున్న గ్రంథాలయ అధికారి మధుసూదన్

యాడికి, నవంబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం ఆవరణలో వున్న గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ అధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలల్లో భాగంగ పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పుస్తక ప్రదర్శనలో పాల్గొని చారిత్రాత్మక, జానపద, రాజకీయ, వినోదాత్మక, విజ్ఞానాత్మక, ఆధ్యాత్మిక తదితర వాటి గురించి తెలుసుకున్నారు. పుస్తకం ఒక మంచి స్నేహితుడు, గురువులాంటిదని విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఎంతో ఉపయోగపడుతాయని గ్రంథాలయ అధికారి మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయరామ్, తహరున్, మహేశ్వరి, పాఠకులు వెంకటేష్, చాంద్, మోహన్, వినయ్, పురుషోత్తం, రాముడు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన

పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జయరాములు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులతో కథలు, స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించి, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించి పుస్తకాలు చదివించడం జరిగిందన్నారు. అలాగే గ్రంథాలయంలో అందుబాటులో వుండే పుస్తకాలను చదివి అన్ని అంశాలపై అవగాహన కలిగి వుండాలని ఆయన తెలియచేశారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

నూతన వైద్యుడు బాధ్యతల స్వీకరణ

యాడికి, నవంబర్ 15 ప్రభాతవార్త

బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ దేవరాజన్

మండలంలోని రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన డాక్టర్‌గా ఇకె దేవరాజన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. రాయలచెరువు ప్రభుత్వాసుపత్రిలో గతంలో ఇరువురు వైద్యసేవలు అందించేవారు. అయితే ఉన్నత విద్య కోసం ఇటీవల వైద్యురాలు సుహాసిని వెళ్లడంతో ఆ స్థానంలో దేవరాజన్ నియమితులయ్యారు.

శ్రీఅశ్వత్థనారాయణస్వామిని దర్శించుకున్న గుత్తి సీనియర్ సివిల్ జడ్జి తేజోవతి

పూజల్లో పాల్గొన్న జడ్జి తేజోవతి

పెద్దపప్పూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థ నారాయణస్వామిని మంగళవారం గుత్తి సీనియర్ సివిల్ జడ్జి తేజోవతి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కట్టపై వున్న శ్రీఅశ్వత్థనారాయణ స్వామితో పాటు శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, స్థల పురాణం గురించి అర్చకులు జడ్జికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీచైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఆలయ ఇఒ సుబ్రమణ్యం, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

తాడిపత్రిరూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త

పథకాలను వివరిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ కేతిరెడ్డి ఫ్యామిలీ అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తుందని యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెద్దపొలమడ గ్రామంలో మంగళవారం జరిగిన జనచైతన్య యాత్ర లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నవరత్న సంక్షేమ పథకాలను అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రాకల తోడ్పాటునందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాగరాజు, సర్పంచు శ్రీనివాసులు, డీలర్ సుధాకర్, మోహన్‌రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దేవునిఉప్పలపాడులో తోటబడి

చీనీ చెట్లను పరిశీలిస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని దేవునిఉప్పలపాడు గ్రామంలో ఉద్యానవనశాఖ అధికారి ఉమాదేవి మంగళవారం తోటబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి చీనీ తోటల్లో చేపట్టే యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. సేంద్రీయ ఎరువులు, సూక్ష్మపోషకాలు, రసాయనిక ఎరువులుపై అవగాహన కల్పించారు. అనంతర ం గ్రామంలోని చీనీ తోటలను పరిశీలించారు. తోటల్లో ఎక్కువగా వ్యాపించే వేరుకుళ్లు ఎండు తెగులుపై అవగాహన కల్పించి వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె అధికారి హరినాథ్‌రెడ్డి, వైసిపి పార్లమెంటరీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కేశవరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించిన కేతిరెడ్డి

పెద్దపప్పూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

మండలంలోని చిన్నపప్పూరుకు చెందిన వైసిపి నాయకులు చెన్నారెడ్డి చిన్నాన్న కేశవరెడ్డి మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి గ్రామానికి చేరుకుని కేశవరెడ్డి భౌతికదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

కుటుంబసభ్యులను పరామర్శించిన సుదర్శన్‌నాయుడు

భౌతికదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న సుదర్శన్‌నాయుడు

పుట్లూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని కొండుగారికుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ కన్వీనర్ వల్లెపు మల్లికార్జున (33) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు వున్నారు. మల్లికార్జున మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గరికపాటి సుదర్శన్‌నాయుడు గ్రామానికి చేరుకుని మల్లికార్జున భౌతికదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా కుటుంబసభ్యులను తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఫోన్ ద్వారా పరామర్శించి వారిని ఓదార్చి కుటుంబానికి తెలుగు దేశం పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

పద్మవాణి హైస్కూల్‌లో ఎస్ఎల్‌సి స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం, విద్యార్థులకు బహుమతులు అందచేసిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలోని విజయనగర్‌కాలనీలోని పద్మవాణి హైస్కూల్‌లో మంగళవారం ఎస్ఎల్‌సి స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అనే కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, ఎంఇఒ నాగరాజులు ప్రారంభించారు. 1 నుండి 7వతరగతి వరకు విద్యార్థిని, విద్యార్థులు లీడ్ కంపెనీ వారిచే డిజిటల్ క్లాసులు వాటి పట్ల అవగాహన ఎంత వరకు విద్యార్థులు నేర్చుకున్నారు అనే అంశంపై ఎస్ఎల్‌సి ప్రోగ్రామ్ నిర్వహించడమైంది. ఇందులో భాగంగా పాఠశాలకు చెందిన 400 మంది విద్యార్థులు తయారు చేసిన నమూనాలను కమీషనర్, ఎంఇఒ పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జి.నాగేశ్వరయ్య, హెడ్‌మిస్ట్రెస్ అలిమ, హెడ్‌మాస్టర్ జయచంద్రారెడ్డి, మహబూబ్‌బాష, నాగజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రైవేటు టీచర్లకు విముక్తి దొరకనుందా

-పశ్చిమ రాయలసీమ టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ చామల అనిల్‌వెంకటప్రసాద్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త

కార్పోరేట్ యాజమాన్యాలు ప్రైవేటు టీచర్లకు ఎలాంటి ఒప్పంద పత్రాలు ఇవ్వకుండా ఉద్యోగ భద్రత లేకుండా తక్కువ జీతాలకే ఎక్కువ శ్రమ దోపిడీ చేస్తూ ప్రైవేటు టీచర్ల జీవితాలను పీల్చి పిప్పి చేస్తూ యాజమాన్యాలు మాత్రం కోట్లు గడిస్తున్నారని పశ్చిమ రాయలసీమ టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థి రూపాయి డాక్టర్ చామల అనిల్ వెంకటప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లు ఈ శ్రమ దోపిడీ ఆపడానికి టీచర్ ఎంఎల్‌సి ఓటు నమోదు చేసుకోవడానికి ఇచ్చే సర్వీసు సర్టిఫికెట్ ద్వారా అడ్డుకట్ట వేయవచ్చని కాబట్టి సర్వీసు సర్టిఫికెట్‌ను చాలా జాగ్రత్తగా దాచుకోవాలని, తిరిగి యాజమాన్యాలకు ఇవ్వవద్దని సూచించారు. ఈ సర్వీసు సర్టిఫికెట్ ద్వారా జిఒ నెంబర్-1 మరియు గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా సమాన పనికి సమాన వేతనం అనే హక్కు ప్రైవేటు టీచర్లకు వచ్చి ప్రభుత్వ టీచర్లతో సమానంగా వేతనాలతో అర్హులవుతారు. నిబంధనల ప్రకారం ప్రతి నెలా యాజమాన్యం ఇవాల్సిన 6 శాతం ఐపిఎఫ్‌కు కూడా అర్హులవుతారు. ఈ ప్రయోజనాలు ఇవ్వని స్కూళ్ల రికగ్నిషన్‌ను చట్టబద్ధంగా రద్దు చేయవచ్చు. అలాగే ఇంకా అనివార్య కారణాల వల్ల ఓటు నమోదు చేసుకోని అర్హులైన ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉపాధ్యాయులు ఖచ్చితంగా ఓటు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

కార్యవర్గ సమావేశానికి కౌన్సిలర్ హాజరు

సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్ మల్లికార్జున

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త

కర్నూల్‌లోని నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని దేవి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఎస్‌సి సెల్ కార్యవర్గ సమావేశానికి తాడిపత్రి పట్టణానికి చెందిన టిడిపి కౌన్సిలర్ మల్లికార్జున హాజరయ్యారు. ఇందులో భాగంగా కర్నూల్, కడప, నంద్యాల, అనంతపురం, హిందూపురం పార్లమెంట్ ఎస్‌సి సెల్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు, జోన్-5కు సంబంధించిన ఎస్‌సి సెల్ రాష్ట్ర జిల్లా, నియోజకవర్గం, పట్టణ, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

మే ఐ హెల్ప్‌యు ద్వారా రక్తదానం

యాడికి, నవంబర్ 15 ప్రభాతవార్త

రక్తదానం చేస్తున్న దృశ్యం

ధర్మవరం మండలం గరుడంపల్లి గ్రామంలో నివాసం వుంటున్న మల్లక్క అనే మహిళ అనంతపురం లోని శ్రీనివాస ఆసుపత్రి లో చికిత్స పొందుతూ అత్యవసరంగా సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ కావాలని వైద్యులు ఆమె కుమారుడు పోతులయ్యకు తెలపడంతో అతని స్నేహితుడు నారాయణస్వామి ద్వారా యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్‌ని సంప్రదించారు. దాంతో దాసరి ఆంజనేయులు రాత్రి 9 గంటల సమ యంలో యాడికి నుండి బయలుదేరి వెళ్లి అనంతపురంలోని తన సింగిల్ డోనల్ ప్లేట్లెట్స్‌ను అందచేశారు. దీంతో ఆంజనేయులును వారు ప్రత్యేకంగా అభినందించారు. ఎక్కడైనా కానీ రక్తం అవసరమైన వారు లేదా రక్తదానం చేయాలనుకున్న వారు మా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్‌ను సంప్రదివచ్చని ఫౌండేషన్ అధ్యక్షులు బండారు బాలకృష్ణ తెలిపారు. ఈ కార్య క్రమంలో యాడికి మే ఐ హెల్ప్‌యు ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్‌రెడ్డి, చింతా నరసింహ, సిద్దవటం తిరుమలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

దుస్తులు పంపిణీచేస్తున్న దృశ్యం

యాడికి, నవంబర్ 15 ప్రభాతవార్త

మండల పెద్దమ్మ ఆలయం సమీపంలో మంగళవారం కొట్టాలపల్లికి చెందిన దంపతులు శ్రీనివాసయాదవ్, పార్వతిల కుమార్తె బ్రహ్మణి జన్మదినాన్ని పురస్కరించుకుని యాచకులు, పారిశుద్ధ్య కార్మికులకు 10 వేలు విలువ చేసే దుస్తులు పంపిణీ చేశారు. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైన శ్రీనివాసయాదవ్ బాల్యదశ నుండే సమాజంపై అవగాహన కల్పిస్తూ, సమాజంలోని దారిద్ర్యరేఖకు దిగువనున్న వారికి ఇతోదికంగా సేవలు చేస్తూ వారి పట్ల ఎలా మెలగాలో తన కుమార్తెకు విరిస్తున్నట్లు ఆయన స్వయంగా తెలిపడం విశేషం. ఇలా ప్రతి ఒక్కరు సమాజం పట్ల ఆలోచిస్తే ముఖ్యంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తే వారి భవిష్యత్తు అందరికి అనుసరనీయమవుతుందని సామాజిక కార్యకర్తలు పేర్కొనడం విశేషం.

సినీహీరో కృష్ణకు ఘన నివాళులు

ముదిగుబ్బ, నవంబర్ 15 ప్రభాతవార్త

సినీహీరో సూపర్‌స్టార్ కృష్ణకు ఆయన అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర ్భంగా అభిమానులు మాట్లాడుతూ సూపర్‌స్టార్ కృష్ణ ఎన్నో విభిన్నమైన పాత్రలతో తన నటనతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నాడన్నారు. ఈ రోజు ఆయన మృతి అభిమానులకు తీరనిలోటన్నారు. ఈ సందర్భంగా వీరాభిమాని ఆర్ఎంపి డాక్టర్ గోవిందు మాట్లాడుతూ 1985లో విడుదలైన అగ్నిపర్వతం సినిమా ద్వారా ఆయనకు వీరాభిమానిగా మారానని రాయలసీమ పరిసరాల్లో కృష్ణ సినిమాలు ఎక్కడ షూటింగ్ జరిగినా అక్కడికి చేరుకుని కృష్ణతో మాట్లాడేవారమని ఆయన కూడా అభి

04ATP15_04ATP15.qxd 15-11-2022 PM 10:15 Page 1

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న దృశ్యం

నదీమ్ అహ్మద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్.ఎం.ఉమామోహన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ వారి ఆధ్వర్యంలో ఘనంగా ఉమ్మడి జిల్లాలలో ప్రారంభమైన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకలు 2వ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయం, అనంతపురం ఆవరణంలో ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ నదీమ్‌అహ్మద్ పుస్తక ప్రదర్శన ప్రారంభింపబడినది. శ్రీ నదీమ్ అహ్మద్‌గారు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యార్థినీలు మంచి క్రమశిక్షణ కలిగి మంచి విద్యార్థు లుగా ఎదగాలని రేపటి పౌరులైన మీరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని మీ జీవిత లక్ష్యాలను చేరుకోవాలని మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు. ఎం.వి. సుబ్బారెడ్డి, డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ అనంత పురం వారు మాట్లాడు తూ.. విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు వెళ్లి పాఠ్యపుస్తకాల తోపాటు వివిధ రకాల పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొం దించుకోవాలని అన్నారు. వివిధ స్కూల్స్ నుంచి వచ్చిన విద్యార్థిని విద్యా ర్థులకు వ్యాసరచన పోటీలు సీని యర్స్, జూనియర్స్‌కు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్ ఎం ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి రమ, వైసీపీ నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం. మోహన్‌రెడ్డి, జి.క్రియా, గులాం హేస్సేన్, సుబ్బరత్నమ్మ, ఉప గ్రంథాలయ అధికారి, గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పుర ప్రజలు పాల్గొన్నారు. సాయ ంత్రం 6 గంటలకు గ్రంథాలయ వారోత్సవాలు సమీక్ష నిర్వ హించబ డును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చామలూరు హరిత, రాజ గోపాల్; అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమి, వాసంతి సాహిత్య, డిప్యూటీ మేయర్ హాజరయ్యారు. తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఇంటింటికి శుద్ధజలం అందించడమే జల్ జీవన్ లక్ష్యం - ఎంపిపి సుబ్బర హేమలత

మాట్లాడుతున్న ఎంపిపి హేమలత

ఆత్మకూరు నవంబర్ 14 ప్రభాతవార్త

ఇంటింటికి శుద్ధ జలం అందించేందుకు కేంద్ర,రాష్ట్రాప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న జల్‌జీవన్ మిషన్ పథకం ముఖ్య ఉద్దేశ్యమని ఎం పిపి హేమలత పేర్కొన్నారు.సోమవారం ఆత్మకూరు సచివాలయంలో జేజేఎం రైజ్ స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధులు శ్రీనివాసులు జలజీ వన్ ముఖ్య లక్ష్యంపై ప్రజలకు,వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పల్లెలోను ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని,ప్రతి వ్యక్తికి రోజుకు సగటున 55 లీటర్లు నీటిని అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. జల జీవన్ మిషన్ పథకం 2024 నాటికి ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు.గతంలో ఒక వ్యక్తికి 45 లీటర్ల ప్రామాణికత ఉండేదని,మారిన జీవన ప్రమాణాల నేపద్యంలో సగటున 55 లీటర్లు అవసరమన్నారు.గ్రామీణ నీటి సరఫరా,పారిశుద్ధ్య విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) అధికారులు ఈ పనులను చేపడుతున్నారన్నారు. జల జీవన్ మిషన్ పథకాల నిర్వహ ణలో ప్రజ ల భాగస్వామ్యం పెంచడానికి విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీని ఏర్పాటు చేస్తున్నారని తెలియజేశారు. అందులో 25 శాతం మహిళలు, వార్డు మెంబర్లకు,50 శాతం వెనక బడిన తరగతుల వారికి సభ్యులుగా అవ కాశం కల్పిస్తున్నారన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ పథకంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. నీటిని వృథా చేయకుండా జాగ్రతలు తీసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ వరలక్ష్మి, పంపనూరు సర్పంచ్ ఎర్రిస్వామి, పంచాయితీ కార్యదర్శి శైలజ, రైజెస్ ఎన్జీఓ ప్రతినిధులు శ్రీనివాసులు, ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం..రాష్ట్రాన్ని కుష్టు రహితం చేద్దాం !!

కుష్టువ్యాధి నిర్మూలనపై ర్యాలీ నిర్వహస్తున్న వైద్యసిబ్బంది

ఆత్మకూరు నవంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు కుష్టు వ్యాధి నిర్మూలన కోసం గ్రామాలల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు డాక్టర్ దయాకర్ తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ దయాకర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 15వ తేది నుంచి వచ్చే నెల డిసెంబర్ 5వ తేది వరకు కుష్టు వ్యాధి నిర్మూలన కోసం ఇంటింటి సర్వే నిర్వహిస్తు న్నామన్నారు.కుష్టువ్యాధిపై అవగాహన కల్పించుటకు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిం చారు. కుష్టువ్యాధి "మీకో బాక్టీరియమ్‌లెప్రే" అనే సూక్ష్మక్రిమి వలన వస్తుందన్నారు.ఈ క్రిములు తుమ్మడం,దగ్గడం వలన వ్యాప్తి చెందుతాయని తెలియ జేశారు.వ్యాధి లక్షణాలు కనిపించుటకు 5 నుంచి 7 సంవత్సరాలు పట్టవచ్చున్నారు.ఈ వ్యాధికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తున్నారు. వ్యాధికి ఇచ్చే చికిత్సను బహుళ ఔషధ చికిత్స విధానం అంటారని,అందులో ఒక రకం 6 నెలలు,రెండో రకం 12 నెలలు పడుతుందన్నారు. ఈ వ్యాధి లక్షణాలు స్పర్శ లేని మచ్చ, ముఖం, ఎద,వీపు మీద నొప్పి లేని బుడిపేలు, కన్ను బొమ్మలు వెంట్రుకలు రాలి పోవుట, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, పాదాలు, చేతులు బొబ్బలు రావటం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు దయాకర్, సునీల్‌కుమార్, ఎంపీహెచ్ ఈఓ నాగేశ్వరయ్య ,మునాఫ్, సీహెచ్ఓ చంద్రవతి, సూపర్‌వైజర్ వెంకటరత్నమ్మ, ఆరోగ్యకార్యకర్తలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి - ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఐటిఐ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అదే విధంగా ఫర్నీచర్‌ను అన్ని ట్రైలర్లకు ఏర్పాటు చేయాలి. ఖాళీగాఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, జిల్లా ప్రభుత్వ ఐటిఐ కళాశాలల కన్వీనర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఓతూరు పరమేష్ మాట్లాడు తూ.. కరువుకు నిలయమైన టువంటి అనంతపురం జిల్లాలో వందలాది మంది విద్యార్థులు టెక్నికల్ విధ్యలో రాణించడం కోసం పేద, మధ్య తరగతి కుటుం బాలకు సంబంధించిన విద్యార్థులు అందరూ కూడా ఎక్కువ శాతం ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో చేరుతున్నారన్నార. ఇలాంటి సందర్భంలో ప్రభుత్వఐటిఐ కళాశాలలో చదువుతు న్నటువంటి విద్యార్థులు చదువులు అనేక కష్టాలు నడుమ సమస్యల నడుమ కొనసాగుతున్నాయి. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కళావాలలో కనీసం తాగడానికి విద్యార్థులు దాహంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా కళాశాలకు వచ్చిన సమయంలో ఇంటికి వెళ్లేంత వరకు విద్యార్థులకు టాయి లెట్స్ సదుపాయం లేక మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి ఐటిఐ కళాశాలలో ఉన్న సమస్యలు పరి ష్కారిచాలని డిమాండ్ చేశ్శారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్, సాగర్, మణిదీప్ విద్యార్థులు రాజు, వీరేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దివికేగిన సూపర్‌స్టార్‌కు మాజీ మంత్రి కాలవ ఘన నివాళులు

కాలవ శ్రీనివాసులు

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు సీని వినీలాకాశంలో దశాబ్దాలుగా మెరిసిన టాలీవుడ్ జేమ్స్ బాండ్ కృష్ణ మరణం పట్ల టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నటుడిగా, నిర్మాతగా అనేక ప్రయోగాలు చేసిన సాహసిగా ఆయన సినీ ప్రయాణం స్ఫూర్తి దాయకమన్నారు. తెలుగు చిత్ర జగత్తులో ఉన్న శిఖరాలకు ఎదిగిన నటశేఖ రుడని, నటవిశ్వరూపంతోపాటు తమ మంచి తనంతో లక్షలాది మంది అభిమానులను సంపాదించుకున్న సూపర్ స్టార్ కృష్ణగారన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటిస్తున్నామన్నారు. వెంట వెంటనే తల్లిదండ్రులను కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న నవతరం సూపర్ స్టార్ మహేష్‌బాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

నేడు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి జేఏసి సత్యగ్రహ దీక్ష

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

శ్రీభాగ్ ఒడంబడిక చేసుకుని 85 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా అభివృద్ధి వికేంద్రీకరణ సాధన జేఏసి ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేది బుధవారం ఉదయం 10:30 గంటలకు అనంతపురంలోని లలిత కళాపరిషత్ ఆవరణంలో ఉన్న కల్లూరు సుబ్బారావు విగ్రహం ముందు సత్యాగ్రహ దీక్ష నిర్వహించనున్నట్లు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నాయకులు పాల్గొంటున్నారని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఆత్మకూరు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

పుస్తక ప్రదర్శన దృశ్యం

ఆత్మకూరు,

నవంబరు 15 ప్రభాతవార్త

ఆత్మకూరు శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం పుస్తక ప్రదర్శనను చేపట్టారు.పుస్తకం విలువను పుస్తకం ఆవశ్యకతను గురించి గ్రంథాల అధికారిని నల్లమ్మ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తకము ఒక మంచి నేస్తం అని పుస్తకాలను చదివే అలవాటు చిన్న ప్పటినుంచే అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సిఇఆర్‌టి వారి ఆదేశాల మేరకు కళా ఉత్సవ్ కార్యక్రమం

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 15 ప్రభాతవార్త

ఎన్‌సిఇఆర్‌టి న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు కళా ఉత్సవ్ కార్యక్రమ ంలో భాగంగా సంగీతం, నృత్యం, చిత్రలేఖనం తదితర 10 విభాగాలలో 9వ తరగతి నుంచి ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం 2022-23 విద్యా సంవత్సరంలో చదువుతున్న ప్రభుత్వ, ప్రబుత్వ ఏయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొన వచ్చున్నారు. ఈ నెల 22న జిల్లాస్థాయిలో ప్రభుత్వ విద్యా శిక్షణా సంస్థ (డైట్) బుక్కపట్నంలో నిర్వహించబడునని బుక్కపట్నం డైట్‌ప్రిన్సిపాల్ ఎస్.రామకృష్ణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జల్లాస్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థిని, విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపబడునని, మరింత సమాచారం కొరకు కార్యనిర్వహకు లైన పి.లక్ష్మి డైట్ లెక్చరర్ 9440944737లో సంప్రదించాలని సూచంచారు.

జగనన్న కాలనిల్లో సమస్యలను ప్రజలకు తెలియజేస్తే ఓర్చుకోలేకున్నారు
- జనసేన అధికార ప్రతినిది మురళీకృష్ణ

మాట్లడుతున్న సాకేమురళీకృష్ణ

బుక్కరాయ సముద్రం,

నవంబర్ 15 ప్రభాతవార్త

జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు అనే కార్యక్రమంలో భాంగా శింగనమల నియోజకవర్గంలో పర్యటించి కాలనిల్లో ఉన్న సమ స్యలను ప్రజలకు తెలియ జేస్తే వైసిపి నాయకులు ఓర్చుకో లేక అవాకులు చవాకులు పేలుతున్నారని జనసేనపార్టీ జిల్లా అదికార ప్రతినిది సాకేమురళీకృష్ణ అన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లడుతు జగనన్న కాలనీలు జనవాసాలకు దూరంగా కొండ గుట్టల్లో,వంకల్లో కాలనీలు ఏర్పాటుచేశారు.వైసిపి నాయకులకు జనసేనపార్టీ తరుపున సవాలు విసురుతున్నాం బుక్కరాయసముద్రం మండలంలో 19 గ్రామ పంచాయితీల్లో ఒక్క బుక్కరాయ సముద్రం, అమ్మ వారిపేట గ్రామం తప్ప మిగిలిన గ్రామాల్లో జగనన్న కాలనీలు అరకొరలతో పునాదులు నిలిచిపోయినాయన్నారు. వైసిపి ప్రభు త్వం ఇచ్చిన 600 ఇంటి పట్టాలను ఎందుకు రద్దుచేశారు..టిడిపి జనసేన ఒక్కటే అని అంటూన్నారు టిడిపి చేసిన అవినీతిని వైసిపి ప్రభుత్వం బయటకు పెట్టి వారిని జైలుకు పంపవచ్చుకదా ఎందుకు పంప డంలేదు. కనీసం గ్రామాలకు వెల్లే రోడ్లుకూడ సరిగాలేవన్నారు.పేరుకు మాత్రం రాష్ట్రంలో 10లక్షల గృహాలు నిర్మిస్తున్నాం వాటిలో కనీసం 10వేలై నా పూర్తి చేశారా,జనసేనపార్టీ అదినేత పవన్‌కళ్యాణ్ కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణచూసి ఓర్వలేకనే అదికారం పోతుందని ఇలా మ్లాడుతున్నారు.ప్రజల సమస్యలు పరిష్కరించలేని పక్షంలో ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి

సమావేశంలో మాట్లాడుతున్న చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్

కదిరి టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త : బాలల హక్కులను పరిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజి విద్యార్థినిలకు చైల్డ్‌లైన్‌సే దోస్తీ కార్యక్రమంపై అవగాహ సదస్సు నిర్వహించారు. కదిరి ప్రజా సేవా సమాజ్ ఆధ్వర్యంలో చైల్డ్‌లైన్ 1098 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా బాలల హక్కుల పరి రక్షణే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఈ నెల 14 నుంచి 20వ తీదీ వరకూ బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం శాంతమ్మ, ఎస్సై సుబ్బారావు, టీచర్ ప్రసాద్, చైల్డ్‌లైన్ సిబ్బంది మధు, లక్ష్మిప్రసన్నలు పాల్గొన్నారు.

సెబ్ ఆధ్వర్యంలో ఈనెల 18న వాహనాల వేలం

కదిరి టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త : సత్యసాయి జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎఎస్పీ రామక్రిష్ణప్రసాద్ ఆదేశాల మేరకు కదిరి సెబ్ పరిధిలో అక్రమ మద్యం రవాణా కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్నట్లు సెబ్ సిఐ రామక్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాట నవంబర్ 18 శుక్రవారం నాడు వేస్తామన్నారు. వేలం పాటలో పాల్గొన దలచిన వారు 10 శాతం దరావత్తు రుసుం చెల్లించాలన్నారు.

రాజకీయ లబ్ది కోసమే ఎల్లారెడ్డి భీంరెడ్డి కుటుంబంపై పిజేఆర్ విమర్శలు
- విలేఖరుల సమావేశంలో వైసీపీ నాయకులు

మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

పామిడి, నవంబర్ 15 ప్రభాతవార్త

రాజకీయ లబ్ది కోసమే ఎల్లారెడ్డి భీంరెడ్డి కుటుంబపై పెరుమాళ్ళ జీవానందరెడ్డి తన పెయిడ్ ఆర్టిస్టుల చేత విమర్శలు చేయిస్తున్నారని వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి ధ్వజమెత్తారు. పదిమందికి ఉపయో గపడే టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని గజరాంపల్లిలో నెలకొల్పటాన్ని మేము స్వాగతిస్తున్నామని సేవా కార్యక్రమాలకు మేమెప్పుడూ అడ్డుపడమని అయితే అక్కడ సంబవించిన విధ్యుత్ ప్రమాదాన్ని ఎల్లారెడ్డి భీంరెడ్డి కుటుంబం చేయించినట్లు పెరుమాళ్ళ జీవానందరెడ్డి తన పెయిడ్ ఆర్టిస్టులతో చౌకబారు విమర్శలు చేయించటం ఎంతవరకూ సమంజసమని మంగళవారం వైసీపీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రశ్నించారు. పాళ్యం నారాయణరెడ్డితో పాటు కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, నగరపంచాయతీ మాజీ కౌన్సిలర్ రుక్మాన్, సోషల్ మీడియా కో-కన్వీనర్ చినరాయుడు, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ రామచంద్ర, సోరకాయలపేట సర్పంచు నాగేశ్వర్‌రెడ్డి, రూరల్ పోలింగ్ కేంద్రాల కన్వీనర్ ఆర్.సి.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డి భీంరెడ్డి కుటుంబానికి ఒక చరిత్ర ఉందని అటువంటి కుటుంబంలోని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రజాభ్యున్నతి, నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు వద్ద మెప్పు పొందటానికి పెరుమాళ్ళ జీవానందరెడ్డి టైలరింగ్ శిక్షణా కేంద్రంలో జరిగిన విధ్యుత్ ప్రమాదా నికి రాజకీయ రంగు పులుము తున్నారని ఆరోపించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి అభ్యు న్న తికి పాటుపడు తున్న ఎల్లారెడ్డి భీంరెడ్డి కుటుంబాన్ని విమ ర్శించే హక్కు పెరుమాళ్ల జీవాన ందరెడ్డికి లేదన్నారు. విధ్యుత్ ప్రమాదాన్ని సినీ ఫక్కీని తలపి ంచే విధంగా తన అనుచరుల చేత రక్తి కట్టిస్తూ ఎమ్మెల్యే కుటుంబంపై బురద చల్లిస్తున్నారని జరగిన సంఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరుపు తున్నారని త్వరలోనే నిజానిజాలు బహిర్గతమై పెరుమాళ్ళ జీవానందరెడ్డి డ్రామా కంచికి చేరుతుందన్నారు. విలేఖరుల సమావేశంలో ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్న కేశవరెడ్డి, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, తవిశెల కృష్ణారెడ్డి, ఐడి యా మధుసూదన్‌రెడ్డి, రజాక్, సాలెహా, రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, జనార్దన్‌రెడ్డి, రాము, ఓబుళేసు, బెనకల రామిరెడ్డి, నరశి ంహ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించండి
- కెజిబివి ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి

జవహర్‌లాల్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీలతో కెజిబివి ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి

బాలల దినోత్సవం సందర్భంగా నృత్యం చేస్తున్న విద్యార్థినీలు

శింగనమల, నవంబర్ 15 ప్రభాతవార్త

విద్యార్థినీలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బాలల దినోత్సవం సందర్భంగా శింగనమల కెజిబివి ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి పేర్కొ న్నారు. జవహర్‌లాల్‌నెహ్రూ 133వ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని కెజిబివి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కెజి బివి ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. జవహర్‌లాల్ నెహ్రూకి చిన్న పిల్లలు అంటే ఇష్టమని అందుకే ఆయన మరణాంతరం ఆయన జయంతి రోజున బాలల దినోత్సవాన్ని దేశమంతా జరుపుకుంటున్నారన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు మంచిపరు తీసుకురావాలని నేటి బాలలే రేపటి పౌరులు అని రాష్ట్ర ప్రభు త్వం విద్యార్థుల కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంద న్నారు. బాలల దినోత్సవం సందర్భంగా కెజిబివి పాఠవాలలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందచారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.

కళాశాలల ప్రిన్సిపాళ్లు.. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయండి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

2022 సంవత్సరంలో నిర్వహించిన ఇంటర్మీడియెట్ పరీక్షలకు హాజరైన పాసయ్యిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యా మండలి పాస్ సర్టిఫికెట్‌లను సిద్ధం చేసింది. ఈ పాస్ సర్టిఫికెట్‌లను సదరు కళాశాలల ప్రిన్సిపాళ్లు పిల్లలకు అందుబాటులో ఉంచి వెంటనే వారికి చేరేలా చర్య తీసుకోవాలని ప్రాంతీయ పర్యవేక్షణాధికారి తెలియజేశారు. ఆయా కళాశాల ప్రిన్సిపాళ్లు స్వయంగా వచ్చి ఆ పాస్ సర్టిఫికెట్‌లను తీసుకెళ్లాల్సిందిగా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డా.సురేష్‌బాబు తెలియజేశారు.

ఎన్ఎంఎంఎస్ ఫీజు గడువు పొడిగింపు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

2022-23 సంవత్సరంలో జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌పరీక్ష (ఎన్ఎంఎంఎస్) ఫీజు గడువు 25-11-2022 వరకు పొడిగించామని డిఇఓ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత జిల్లా విద్యాధికారి కార్యాలయంలో కానీప్రభుత్వ పరీక్షల వెబ్ సైట్‌లోగాని సంప్రదించాలని ప్రభుత్వ పరీక్షల సంచాలకులు తెలియజేశారు.

రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఉత్తమ ప్రతిభ

అవార్డును అందుకుంటున్న శ్రీశాన్వి

శింగనమల,

నవంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని శ్రీ శాన్వి గుంటూ రులో జరిగిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలలో మొదటి బహుమతి సాధిం చింది. ఈ సందర్భంగా పాఠశాల యాజ మాన్యం జనరల్ మేనేజర్ సుబ్బారెడ్డి, సిఇఓ ప్రతాప్‌రెడ్డి ,ఏజీఎం శంకర్ నారా యణ, ప్రిన్సిపాల్ కుసుమారేఖ సోమవారం విద్యార్థిని శ్రీశాన్విని ఘనం గా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సంవత్సరంలోని ఇలాంటి పథకాలు ఐదు సార్లు సాధించడం శాన్వికే దక్కిందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతన బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయండి

తహశీల్దారు ఈశ్వరమ్మకు వినతిపత్రం అందజేస్తున్న జనసేన పార్టీ నేతలు

శింగనమల,

నవంబర్ 15 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అర్హులైన పేద ప్రజలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ తోట ఓబులేసు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగం గా జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆదేశాల మేరకు జగనన్న ఇళ్లు పేదలందరికీ కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా గత రెండు రోజుల నుంచి మండల వ్యాప్తం గా జగనన్న కాలనీలను సందర్శించారు. సోమవారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఈశ్వరమ్మకు ఎంపిడిఓ నిర్మలాకుమారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా జగనన్న కాలనీ వివరాలు, ఎంత మం దికి పట్టాలు మంజూరు చేసింది, వివరాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీనేతలు బి.సాయి శంకర్, మధుశేఖర్, నరసింహా, వినిత్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్ట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ నెల 16 నుంచి మండల పూజలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం చెరువు కట్ట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ నెల 16 నుంచి మండల పూజలు నిర్వహిస్తామని దేవస